# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 30 ఆగష్టు 2023 | 8 పేజీలు


## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలోని పురపాలక సంఘాల పరిధిలో చేపట్టిన అభివృద్ధి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్‌నగర్ మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక...

2లో...



స్వర్ణ ప్రాజెక్టు నీటిలో చేప పిల్లలను వదిలిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

## 'మత్స్య సంపద ఉత్పత్తి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం'

**సారంగపూర్, ప్రభాతవార్త :** ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెరిగిందని మత్స్య సంపద పెంచాలన్నదే లక్ష్యం అని అటవీ, పర్యావరణ, న్యాయ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్వర్ణ ప్రాజెక్టులో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని కుల వృత్తులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. చేప పిల్ల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు. రోజువారి ఆహారంలో ఒక భాగంగా తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని దీర్ఘ కాలిక వ్యాధులను నివారించడానికి సహాయ పడుతుందని వైద్యులు సూచిస్తున్నారని పేర్కొన్నారు.

2లో...

- వేటగాళ్ల ఉచ్చులో వన్యప్రాణులు
- వేట మాంసానికి డిమాండ్ ఎక్కువ
- దొంగచాటుగా వేట మాంసాన్ని పట్టణ ప్రాంతాలకు తరలింపు
- పట్టించుకోని అటవి శాఖ అధికారులు

వివరాలు 2లో..

## వన్యప్రాణులపై కరువైన.... నిఘా



**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వన్యప్రణులను రక్షించాలని, వాటి జాతిని పెంచాలని అటవి ప్రాంతం లోపలనే పండ్ల తోటలను, చెట్లను పెంచాలని, నీటి గుంతలు ఏర్పాటు చేయాలని వాటి రక్షణకు పకడ్బంది చర్యలు తీసుకోవాలని పదే పదే చెప్పుతున్నప్పటికి సంభందిత అధికారులు మాత్రం ప్రభుత్వ సూచనలను ఏమాత్రం ఆచరించడం లేదు. దీంతో వన్య ప్రాణుల, మాంసానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో వేటగాళ్లు అదే పనిగా జంతువులను వేటాడుతూ మాంసాన్ని దొంగచాటుగా విక్రయిస్తున్న సంభందిత అటవి శాఖఅధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడంతో వేటగాళ్లు జంతువులపై వేట హద్దు అదుపు లేకుండా పోయింది. దీంతో అటవి జంతువులు, వన్య ప్రాణులు ఎక్కువ సంఖ్యలో సంచరిస్తు ఉంటాయి. కాగా దీన్నే అదునుగా తీసుకున్న అయా ప్రాంతాల వేటగాళ్లు, వీరే కాకుండా ఇతర...

## జిల్లాలో మద్యం షాపుల ప్రక్రియ పూర్తి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియలు మిగిలిన షాపుల కేటాయింపును పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని...

2లో...

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

## దైనందిన జీవితంలో క్రీడలకు కొంత సమయం కేటాయించాలి



2లో...

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త** ప్రజలు తమ దైనందిన జీవితంలో క్రీడలకు, వ్యాయామానికి ఖచ్చితంగా కొంత సమయం కేటాయించాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించవ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఛలో మైదాన్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా క్రీడా, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా క్రీడా, యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి హాజరై మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన....

**18సం॥లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలి**

# సెక్టార్ అధికారులు బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలి

నస్పూర్, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన విధులు బాధ్యతయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు సబావత్ మోతిలాల్, బి.రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు మధ్య అనుసంధానకర్తలుగా సెక్టార్ అధికారులు ముఖ్య భూమిక పోషిస్తారని, ప్రతి సెక్టార్ అధికారి పరిధిలోని పోలీంగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని, పోలీంగ్ కేంద్రాలు, బూత్ స్థాయి అధికారులు, సిబ్బంది, మ్యాపింగ్, రూట్లు, ఓటర్లు సంబంధిత ఖచ్చితమైన సమాచారంతో సిద్ధంగా ఉండాలని



తెలిపారు. సెక్టార్ అధికారులు ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తర్వాత మూడు దశలుగా విధులు నిర్వ హించ వలసి ఉంటుందని, గత ఎన్నికల అనుభవంతో పోలీంగ్ కేంద్రాలలో పూర్తి స్థాయి వసతులు కల్పించాలని, దివ్యాంగులు, గర్భిణులు, వయోవృద్ధుల కొరకు ప్రతి పోలీంగ్ కేంద్రంలో ర్యాంప్ ఏర్పాటు చేయాలని, లింగ నిష్పత్తి, రూట్ మ్యాప్, లొకేషన్ వివరాలు తెలిసి ఉండాలని, ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలో భాలకు గురి కాకుండా కేటాయించిన విధులు సమర్థ వంతంగా నిర్వహించాలని తెలిపారు. 2వ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్య క్రమం-2023 లో భాగంగా సెప్టెంబర్2,3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. సెప్టెంబర్ 28న ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందని, అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా కొరకు భారత ఎన్నికల సంఘం అనుమతి పొందిన అనంతరం 4వ తేదీన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కొరకు ఫారం -6 వినియోగించాలని, ఫారం-7 ద్వారా ఓటరు జాబితాలో పేరు తొలగింపునకు, మరణ, ధృవీకరణ పత్రాన్ని ఫారం-7తో జత చేయాల్సి ఉంటుందని, ఫారం -8 ద్వారా ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో నివాసం మార్పు, నమోదు చేసిన వివరాల సవరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో కొత్తగా ఓటరుగా నమోదుకు ఓటరు వివరాల సవరణకు సంబం ధించిన దరఖాస్తు ఫారం-6,7,8 ను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఎన్నికల సంఘానికి, ఓటర్ల నమోదు అధికారికి సమర్పించవచ్చని తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొవచ్చని, ఓటర్లు తమ మొబైల్ ద్వారా ఓటరు హెల్ప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని దరఖాస్తు సమర్పించవచ్చని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# ధైనందిన జీవితంలో క్రీడలకు కొంత సమయం కేటాయించాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** నిర్వహించిన



కార్యక్రమానికి జిల్లా క్రీడా, యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి హాజరై మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఖచ్చితంగా క్రీడలకు, వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలని అన్నారు. దేశంలో అనేక మంది క్రీడాకారులు తమ జీవితంలో ఎంతో కష్టపడి క్రీడారంగంలో రాణించి విశేష సేవలు అందించి అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ఎనలేని ఖ్యాతి సంపాదించారని తెలిపారు. క్రీడలతో, వ్యాయామంతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం కలుగుతుందని, కలిసి కట్టుగా పనిచేయడం అలవడుతుందని, ఓటమి నుంచి గెలుపు వైపు ఎలా సాగాలో తెలుస్తుందని, మానసిక రుగ్మతల నుంచి బయటకు తీసుకువస్తుందని, ప్రజల మధ్య స్నేహభావం పెంపొందితుందని అన్నారు.



విద్యార్థులు, యువత తమ నిత్య జీవితంలో ఖచ్చితంగా క్రీడలకు కొంత సమయం కేటా యించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని, రాష్ట్ర క్రీడల ప్రాధికార సంస్థ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్స హిస్తుందని, క్రీడలలో రాణించడం వలన ఉన్నత విద్య, ఉద్యోగాలలో అవకాశం లభిస్తుందని తెలిపారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 18సం॥లు నిండిన ప్రతి ఒక్కరు ఫారం-6 ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని, ఎన్నికల సమయంలో ఖచ్చితంగా ఓటు హక్కు వినియో గించుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఓటరు నమోదు కొరకు పోలీంగ్ కేంద్రంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో, పంచాయతీ కార్యాల యంలో, పురపాలక సంఘ కార్యాల యంలో, కలెక్టరేట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ ఉన్నత పాఠశాల ప్రతినిధి, బిజు, స్పోర్ట్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు, పి.డి.లు., పి.ఈ.టి.లు., క్రీడాకారులు, విద్యార్థినిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులపై కరువైన నిఘా

మంచిర్యాల, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :**రాష్ట్ర ప్రభుత్వం వన్యప్రణులను రక్షించాలని, వాటి జాతిని పెంచాలని అటవి ప్రాంతం లోపలనే పండ్ల తోటలను, చెట్లను పెంచాలని, నీటి గుంతలు ఏర్పాటు చేయాలని వాటి రక్షణకు పకడ్బంది చర్యలు తీసుకోవాలని పదే పదే చెప్పుతున్నప్పటికి సంభందిత అధికారులు మాత్రం ప్రభుత్వ సూచనలను ఏమాత్రం ఆచరించడం లేదు. దీంతో వన్య ప్రాణుల, మాంసానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో వేటగాళ్లు అదే పనిగా జంతువులను వేటాడుతూ మాంసాన్ని దొంగచాటుగా విక్రయిస్తున్న సంభందిత అటవి శాఖఅధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడంతో వేటగాళ్లు జంతువులపై వేట హద్దు అదుపు లేకుండా పోయింది. దీంతో అటవి జంతువులు, వన్య ప్రాణులు ఎక్కువ సంఖ్యలో సంచరిస్తు ఉంటాయి. కాగా దీన్నే అదునుగా తీసుకున్న అయా ప్రాంతాల వేటగాళ్లు, వీరే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వేటగాళ్లు వేటకు వస్తుంటారు. వాళ్లకు రక్షణగా, జంతువులను వేటాడడానికి కుక్కలను వారి వేంట తీసుకోని అటవి ప్రాంతానికి వెల్లి అటవి జంతువులను వేటాడుతూ ఉంటారు. వీరిలో కొందరు వేటగాళ్లు కరెంటు షాకు పెడుతారు. కొందరు ఉచ్చులతో, కట్టె బరిసలు, వలలు వేసి, శిలలతో అడవి పందులను, జింకలను, ఎదులను, కుందేల్లను, మనుబోతులను, ఐనలను, అడవి గంద్రు పిల్లులను, దుప్పులను, నెమళ్లను, అడవి పావురాలను, తదితర జంతువులను, వన్య ప్రాణులను వేటాడి చంపుతుంటారు. ఈ వేటగాళ్లలో కొందరు అటవి శాఖ అధికారుల కన్నులు కప్పి దొంగచాటుగా జంతువులను వేటాడుతుండగా, కొందరు వేటగాళ్లు అటవి శాఖ అధికారులను మచ్చిక చేసుకోని జంతువులను వేటాడి అ మాంసాన్ని బీట్ అధికారులకు ఇస్తున్నారని పలువురు అరోపిస్తున్నారు. ఈ వేటగాళ్లు వేటాడిన పారెస్ట్ అధికారుల నిఘ ఎక్కువ పెంచాలని పలువురు కోరుతున్నారు. అంతే కాకుండా అటవి ప్రాంతాలలో వన్య ప్రాణుల జాతులు తగ్గిపోతున్నందున వాటిని కాపాడడానికి వేటను అరికట్టాలి. ఇప్పటికైన సంభందిత అధికారులు పత్యేక దృష్టి పెట్ట తక్షణ చర్యలు చేపట్టి వన్య ప్రాణులను అడవి నుండి ఎక్కువ శాతం భయటకు రాకుండా పత్యేక చర్యలు తీసుకోవాలని వేటగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, వన్య ప్రాణులపై వేటను అరికట్టడానికి చర్యలు తీసుకోవాని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# మత్స్య సంపద ఉత్పత్తి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

సారంగపూర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని కుల వృత్తులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. చేప పిల్ల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు. రోజువారి ఆహారంలో ఒక భాగంగా తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని దీర్ఘ కాలిక వ్యాధులను నివారించడానికి సహాయ పడుతుందని వైద్యులు సూచిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్ రెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపిడిఓ సరోజ, మండల ఇంచార్జి అల్లోల మురళీధర్ రెడ్డి రైతు సమన్వయ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, ఎంపిపి అల్గా మహిపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ మాధవరావు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ అశిత శ్రీనివాస్ రెడ్డి, ఆడెల్లి పోచమ్మ, దేవాలయ చైర్మన్ అయిటి చందు, వైస్ ఎంపిపి రాధా భూమేష్, సొసైటి చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజ్ మహ్మద్, సుజాత నర్సా రెడ్డి, మాజీ అడెల్లి పోచమ్మ, దేవాలయ చైర్మన్ ఉట్ల రాజేశ్వర్, రేగుంట గంగాధర్, జాందినేష్, కందెల భోజన్న, సర్పంచులు, ఎంపిటిసిలు, మత్స్యకారులు, అధికారులు, ప్రజలు కార్యకర్తఉల పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**... జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్‌నగర్ మున్సిపల్ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘానికి మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన పరిపాలన అనుమతులు పొంది వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని తొలగించి అదే స్థలంఒల నూతన భవన నిర్మాణ పనులకు గాను టెండర్ దశలో ఉ న్న వాటిని వేగవంతం చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. ఉపయోగంలో లేని ప్రభుత్వ భవనాలను గుర్తించాలని, స్వయం సహాయ సంఘాల సభ్యులకు భవనాలు కేటాయించడంతో పాటు పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమీషనర్ అంజయ్య, వివిధ విభాగాల అధికారులు, పేదరిక నిర్మూళన సంస్త అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మద్యం షాపుల ప్రక్రియ పూర్తి

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియలు మిగిలిన షాపుల కేటా యింపును పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిలాఖ్ల కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నరసింహారెడ్డితో కలిసి దరఖాస్తుదారుల సమక్షంలో మిగిలి మద్యం షాపుల కేటాయింపులో భాగంగా లక్కీ డ్రా పద్ధతిన లబ్దిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణలైన అర్పిస్తాం... బైపాస్ రోడ్డుకు భూములు ఇవ్వబోము



**బేల, ప్రభాతవార్త:**
బైపాస్ రోడ్డు కోసం మంగళవారం బేల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆదిలాబాద్ జిల్లా ఆర్డీఓ, డీస్పీ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో బాధిత రైతులతో మరోసారి రైతుల అభిప్రాయం తీసుకున్నారు. ఈసందర్భగా ఆర్డీఓ శ్రవంతి మాట్లాడుతూ అంతరాష్ట్ర రహదారి 353 బి బేల మండల కేంద్రం నుంచి బైపాస్ దాదాపుగా 4.50 కిలో మీటర్ల వెళ్తుంది. ఈ బైపాస్ గుండా భూములు కోల్పోతున్న రైతులతో చర్చించి వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కానీ రైతులు మాట్లాడుతూ నాలుగు వరుసలా రహదారికి తాము అడ్డుకోమని కానీ ఎక్కడి నుంచి ఈ రహదారి ప్రారంభమైందో ఆ ప్రాంతాల్లో ఎక్కడ కూడా బైపాస్ ఉసే లేదు. కేవలం బేల మండలానికి వచ్చే సరికి బైపాస్ రోడ్డును చేపడుతున్నారన్నారు. తమ ప్రాణాలు పోయిన సరే బైపాస్ రోడ్డుకు తమ భూములను ఇవ్వబోమని రైతులు తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

నేరడిగొండ, ప్రభాతవార్త: మండల కేంద్రంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ నివాసంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన బజార్హత్నూర్ మండల కన్వీనర్ సామనపల్లి శేఖర్, బోథ్నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మెట్టు అవినాష్, భూతాయి ఉప సర్పంచ్ జైతు, బజార్హత్నూర్ మండల నాయకులు రోహిదాస్, పెందూర్ జ్ఞానేశ్వర్, మాదవి, సంతోష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు తిరుమల గౌడ్, ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ దేవన్న, బోథ్ మార్కెట్ కమిటీ మాజీ ఉప అధ్యక్షులు భాస్కర్రెడ్డి, బజార్హత్నూర్ మండల మాజీ సోషల్ మీడియా అధ్యక్షులు కె. అక్షయ్కుమార్, నేరడిగొండ మాజీ జడ్పీటీసీ డాక్టర్ జహీర్, బీఆర్ఎస్పార్టీ మండల కన్వీనర్ శివారెడ్డి పాల్గొన్నారు

# రాష్ట్రంలో అన్నివర్గాలకు సమన్యాయం

**-ఎమ్మెల్యే శంకర్నాయక్**

**కేసముద్రం రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త**



రాష్ట్రంలో అనేక సంక్షేమపథకాలు ప్రవేశ పెడుతూ సిఎం కేసీఆర్ అన్నివర్గాలకు సమన్యాయం చేస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఈదులపూసపల్లి గ్రామంలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పేదల పార్టీ అని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందన్నారు. ఏండ్ల తరబడి పరిపాలన చేసిన గత పాలకులు చేయలేని అభివృద్ధిని సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాలకు కొత్తబిచ్చగాళ్లు వస్తున్నారని వారు చేప్పే మాయమాటలు ఎవరు నమ్మొద్దన్నారు. పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. దీనిలో భాగంగా రమేష్కు వైద్యఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుండి రూ. 2.50లక్షలు మంజూరు కాగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనాధ్రెడ్డి, సర్పంచ్ రావుల విజితరవిచందర్రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దర్గేష్, వైస్ ఎంపిపి నవీన్రెడ్డి, నజీర్ అహ్మద్, శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు



**గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**

సేంద్రీయ పద్దతుల ద్వారా వ్యవసాయ సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని లోడి స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ ఎస్.ఇన్నారెడ్డి అన్నారు. మండలంలోని కోబల్తండాలో ఉజ్వల ప్రాజెక్టు కారితాస్ ఇండియా వారి సహకారంతో మంగళవారం సే ంద్రీయ వ్యవసాయ పద ్ధతులపై రైతులకు అవగాహన కలిగించారు. ఆరోగ ్యకర పంటలు కావాలంటే సే ంద్రీయ వ్యవసాయం అలవాటు చేసుకోవాలన్నారు. రసాయన ఎరువులకు బదులు ఆవుపేడతో జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసుకొని వాడుతూ ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవాలన్నారు. జీవా మృతం ఉపయోగించడం వల్ల ఈ ద్రావణం మట్టిని బలంగా చేసి కోటా నుకోట్ల శిలీంద్రాలు, సూక్ష్మజీవులను ఉత్పత్తి చేస్తాయన్నారు. జీవామృత ద్రావణాన్ని పంటలకు వాడే విధానాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులకు జామ, దానిమ్మ, కూరగాయల విత్తనాలను పంపిణి చేసారు. జిల్లా కోఆర్డినేటర్ కె సురేష్, పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్పార్టీ

**కేసముద్రం రూరల్, ఆగస్టు29, ప్రభాతవార్త**

మండలంలోని గ్రామాలలో సెప్టెంబర్ 2,3తేదీలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామని దన్నసరి కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్ అన్నాడు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గతంలో కాంగ్రెస్పార్టీ చేసిన అభివృద్ధిని తెలియజేస్తామన్నారు. కల్లో పార్టీని అధికారంలోకి తీసుకరావడమే లక్ష్యంగా సమిష్టిగా కృషిచేస్తామన్నారు. ఆయన వెంట

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**



గూడూరు, చంద్రుగూడెం ఎస్సీ కాలనీలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్కుమార్రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్లో చేరగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వీరు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్లో చేరినట్లు వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప ్షన్ సభ ్యుడు రహీం, వేణుమాధవరెడ్డి, శివ, ఐలయ్య, ఎల్లయ్య, హరీష్, యాదగిరి, సారయ్య, రత్నం, సతీష్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్ మృతి-పలువురి నివాళి

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా పార్ట్టైం స్వీపర్గా పని చేస్తున్న బాషికాల రాములు మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఆరోజు ఉదయం తన ఇంటివద్ద ఒక్కసారిగా అస్వస్థతకు గురైన రాములు కొద్దిసేపటికే కన్ను మూసాడు. కాగా ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు, రాజకీయపార్టీల ప్రముఖులు రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ాా, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్కుమార్రెడ్డిలతో పాటు ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు రాములు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఆదిలాబాద్ వార్త

## ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులపై దృష్టి సారించాలి

**-భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను బోధించాలని భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం అన్నారు. మంగళవారం జడ్పీఎస్ఎస్ పాఠశాలను సందర్శించి, ప్రధానోపాధ్యాయుడు తిలావత్ గోపాల్ సింగ్కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల సమయంలో విద్యార్థులు బయటకు పోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు సోన్కాంబ్లే బాబాసాహెబ్, కాంబ్లే రాజేందర్, కాంబ్లే విక్రమ్, సూర్యవంశీ తతాగథ్ పాల్గొన్నారు.

## జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా సూర్యకాంత్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక నూతన అంబేద్కర్ భవన్లో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఎన్నికను నిర్వహించగా ఇందులో తలమడుగు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు చెందిన జంతుశాస్త్ర అధ్యాపకులు పబ్బత్ సూర్యకాంత్ జిల్లా నిర్వాహక అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఆయనను తలమడుగు జూనియర్ కళాశాల లెక్చరర్స్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో లెక్చరర్స్ మహేశ్, కృష్ణ, సురేష్, పాపయ్య, దినేష్ రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



గొర్లకురమలను అడుగడుగునా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018లో గొర్ల కురమలకు రెండవ విడతలో గొర్రెలు రాని వారికి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి గొర్ల కురుమలను నట్టేట్లో ముంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే గొర్ల కురమలకు గొర్లను పంపిణీ చేయాలని, డీడీ రూపంలో కట్టిన డబ్బుకి సంవత్సరం వడ్డీ కలిపి గొర్ల కురుమలకు అందజేయాలన్నారు. లేని పక్షంలో కురుమ కుటుంబాలన్ని పెద్ద ఎత్తున ఉద్యమానికి తెర తిస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో నాయకులు చిలుకూరి జ్యోతిరెడ్డి, కృష్ణయాదవ్; శ్రీనివాస్యాదవ్; స్వామిరెడ్డి, బోయర్ విజయ్, దినేష్ మటోలియా, రవి పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వారోత్సవాలను జయప్రదం చేయండి

### -సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ సెక్రటరీ రేగుంట చంద్రశేఖర్

బెల్లంపల్లి, ప్రభాతవార్త




సెప్టెంబర్ 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ సెక్రటరీ రేగుంట చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మిట్టపల్లి వెంకటస్వామి, రాష్ట్ర సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్యలు తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది అమరులయ్యారని వారు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బెల్లంపల్లి మండలం లంబడి తండాతో పాటు బెల్లంపల్లి పట్టణంకు చెందిన అనేక మంది ప్రాణాలు అర్పించారని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ నెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట రహితంగా వారోత్సవాలను బెల్లంపల్లి నియోజక వర్గంలో మీ అన్ని మండలాలు పట్టణాల్లో గ్రామాల్లో విజయ వంతం చేయాలని వారు కోరారు. ప్రెస్ మీట్‌లో పాల్గొన్న సిపిఐ సభ్యులు ఆడెపు రాజమౌళి, పట్టణ కార్యదర్శి, బియ్యాల ఉపేందర్, సహాయ కార్యదర్శి, గుండా మాణిక్యం, జిల్లా సమితి సభ్యుడు ఎలూనతరి శంకర్ జిల్లా సమితి సభ్యులు, అక్కపల్లి బాపు జిల్లా సమితి సభ్యుడు, బొంతల లక్ష్మీనారాయణ మండల కార్యదర్శి, నాయకులు రత్నం రాజం, బొంకూరి రామచందర్, పులిపాక స్వామి దాసన, గజ్జల రాంనాథ్, మహేందర్,కనక మల్లయ్య బండారి శంకర్, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా సౌందర్యం చాలా గొప్పది

### -బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెలుగు భాష సౌందర్యం చాలా గొప్పదని దాన్ని విద్యార్థులు ఓపికతో తెలుసుకుంటే ఆ మాధుర్యాన్ని పొందవచ్చునని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ(సిఒఈ) ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అన్నారు. మంగళవారం సిఓఈలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ సంబరాల్లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా వ్యవహారిక భాషోద్యమ కర్త గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాషలో అత్యంత సరళమైన పదాలతో గొప్ప సాహిత్యాన్ని సృష్టించడానికి గిడుగు రామ్మూర్తి పంతులు ఉద్యమ స్థాయిలో కృషి చేశారన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే నేడు తెలుగు సాహితనయంలో పలు ప్రక్రియలు ఉత్తమంగా విరా జిల్లుతున్నా యన్నారు. తెలుగు సాహిత్యాన్ని ప్రతి ఒక్కరికి చేరువుగా చేయడంలో వ్యవహారిక భాషోద్యమం ఎంతో చేసింద న్నారు. సాహిత నయంలో సామాన్యుల కన్నీ ళ్ళకు, కష్టాలకు చోటు దక్కింద న్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు చేసిన పద్య గానం అలరించింది. వేమన శతకం, బద్దెన శతకం, సుమతి శతకం, దాశరథి శతకాల్లోని పద్యా లను శ్రావ్యంగా ఆలపించడ మేకా కుండా అర్థవివరణ చేసి ఆకట్టుకున్నారు. తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా నిర్వ హించి పద్యపఠనం, వ్యాసరచనచ, వక్తృత్వ పోటీల్లో ఉత్తమ ప్రతి కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కోట రాజ్ కుమార్, తెలుగు విభాగం సభ్యులు సజ్జనపు విజయ్, గోమాస చంద్రశేఖర్, సింగారావు స్రవంతి, జెవిపి కొక్కుల రాజేశ్వర్, ఉపాధ్యాఉలు దాసం అజిత, దుర్గం రమాదేవి, యాస్మాని హారిక, ఎండి కౌసర్, ప్రేమలత, పొన్నాల రాజ్‌కుమార్, వరమని ప్రమోద్ కుమార్, ఆర్ రామారావు, గణపతి, ఉపన్యాసకులు మిట్ట రమేష్, శ్రీరామ వర్మ, అవునూరి రవి, అనుముల అనిరుద్, విద్యార్థులు పాల్గొన్నారు.



## బొగ్గు గనుల్లో రక్షణ పై
# సమీక్ష సమావేశం

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి జాయం కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్ ప్రాజెక్ట్ అండన ప్లానింగ్ వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్ ఎన్.వి.కె.శ్రీనివాస్, డైరెక్టర్ ఈ అండ్ ఎండి సత్యనారాయణ రావు అన్ని ఏరియాల సేఫ్టీ ఆఫీసర్లతో రక్షణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గని ప్రమాదంలో మరణించిన వారికి మౌనం పాటించారు. ఆ తర్వాత వారు మాట్లాడుతూ గనులలో జరుగు ప్రమాదాలు, వాటికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులతో చర్చించారు. ప్రమాదాలు సంభవించిన క్షణాలలో తీసుకోవలసిన ముందస్తు చర్యలు, రక్షణ అమలు చర్యల విధానాల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. రక్షణకు సంబంధించిన పరికరాల గురించి సవివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ ఏ.జి.ఎం. కే హెచ్ ఎన్ గుప్తా, ఎస్ఓటు జీయం రాజేశ్వర్ రెడ్డి, ఏఎస్ఓ ఎం.రవీందర్, ఈ అండ్ ఎం.ఏ.జిఎం నాగరాజు, మందమర్రి ఏరియా ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏరియా ఏజెంట్లు అన్ని గనుల మేనేజర్లు సేఫ్టీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## బిజేపి నాయకుల అక్రమ
# అరెస్టును ఖండిస్తున్నాం

### -పత్తి శ్రీనివాస్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు అమలు కోసం బిజేపి నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోలీస్‌లు దీక్షా స్థలానికి చేరుకొని పర్మిషన్ లేకుండా నిరసన దీక్షా ఏర్పాటు చేశారని నాయకులను పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా పత్తి శ్రీనివాస్ బిజేపి నాయకుల అక్రమ అరెస్టును ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజేపి పట్టణ ప్రధాన కార్యదర్శి మాస్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు టకుర్ ధాన్సింగ్, జిల్లా నాయకులు ముద్దసాని శ్రీనివాస్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ జంగపెల్లి మల్లయ్య, వైద్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## బాలుర పాఠశాల మైదానంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త



జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ జన్మదిన సందర్భంగా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవంను గౌరవ సూచకంగా ఆయన పుట్టిన రోజైన ఆగస్టు 29న జరుపుకుంటారని, ఈ దినోత్సవమును భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారు. ఈ రోజున ఉత్తమ క్రీడాకారులకు, శిక్షకులకు అవార్డులు ఇచ్చి గౌరవిస్తూ వారి గొప్పతనాన్ని తెలియజేశారు. తదనంతరం ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ ఓ శ్రీకాంత్, ఒం అష్టోత్తర యోగ ఫిట్ సభ్యులు, ఫిట్‌నెస్ సెంటర్ సభ్యులు, పీడీలు సిరంగి గోపాలన, గాజుల శ్రీనివాస్, తదితర మైదానంలోని సభ్యులందరు పాల్గొన్నారు.

## సర్కార్ బావిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల టౌన్, ప్రభాతవార్త



మంచిర్యాల మున్సిపాలిటీ 31వ వార్డు గోసేవ మండల్‌లోని పురాతన సర్కార్ బావిని పూడ్చి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మున్సిపలన కమిష నర్ మారుతి ప్రసాద్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కబ్జాకు గురైన సర్కార్ బావిని స్వాధీనపరచుకొని, ప్రభుత్వ స్థలం అని బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని కోరారు. మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని సర్కార్ బావులను గుర్తించి, కబ్జాకు గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు చింతకింది తిరుపతి, పల్లికొండ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియా వర్క్‌షాప్‌ని సందర్శించిన ఏరియా జీయం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియా జీయం ఏ.మనోహార్ ఏరియా వర్క్ షాప్‌ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వర్క్ షాప్ అధికారులు జియంకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏరియా వర్క్ షాప్ పరిసర ప్రాంతాలను పని స్థలాలను జీయం పరిశీలించారు. గనులకు కావాల్సిన విడిభాగాలను ఇతర సామాగ్రిని ఎల్లవేళలా అందుబాటులో ఉంచుకోవాలని, ఉత్పత్తి సాధనలో ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజియం ఈ అండ్ ఎం నాగరాజు, డీజీయం స్టోర్స్ పైడిశ్వర్, ఏరియా స్టోర్ ఇంజనీర్ శశిధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాంగ్‌కులం పత్రం తహసీల్దార్ ద్వారా జారీ చేయాలి

జైనూర్ , ప్రభాతవార్త :

మరాఠీ మాతృభాష కలిగిన తెలంగాణలోని షెడ్యూల్డ్ కులాల్లో పేర్కొనబడిన కులాల్లో ఒక కులం అయిన మాంగ్ వరుస సంఖ్య 42 కులం వారు దాదాపు 90 శాతం మంది శ్రమను నమ్మి జీవిస్తున్నారు. వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఆర్డీవో కార్యాలయం ద్వారా కాకుండా మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయం ద్వారా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ప్రజా ఫిర్యాదు కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించినట్లు మాంగ్ సమాజ్ సంఘం కొమురం భీం జిల్లా గౌరవ అధ్యక్షులు మావలె దత్త మంగళవారం తెలిపారు. పేదవారు, గతంలో మాంగ్ కులం ప్రజలు నిరక్షరాశ్యత, పేదరికం కారణంగా ఆర్డీవో కార్యా లయం నుండి కులం సర్టిఫికెట్ పొంద డంలో ఉన్న వ్యయప్రయాసాలను భరించలేక



పోతన్నామని ప్రభుత్వం కుల ధృవీకరణ పత్రం లో కోరినట్లు తెలిపారు. మాంగ్ కులం వారికి కూడా ఆర్డీవో కార్యాలయం బదులు తహసీల్దార్ కార్యాలయం ద్వారా కులం పంత్రం పొందడానికి అవకాశం కల్పించాలని, అలాగే గతంలో మాంగ్ కులం వారు మాదిగ లేదా ఇతర ఏ ఉప కులం పేరుతోనైనా కులం పత్రం పొంది, ప్రస్తుతం వారి వాస్తవ కులం అయిన మాంగ్ కులం పేరుతో మరల కులం పత్రం పొంది నిమిత్తం తగు ఆదేశాలు జారీచేయవలసినందిగా ప్రభుత్వానికి ప్రత్యేకంగా సిఫారసు చేయవలసిందిగా కోరుతూ మాంగ్ సమాజ్ జిల్లా సంఘం అధ్యక్షులు మోహాలే దత్త మాంగ్ జిల్లా కలెక్టర్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు ప్రత్యేక వినతిపత్రం అందించడం జరిగిందని అడిషనల్ జిల్లా కలెక్టర్ మాంగ సమాజ్ కులం పత్రం పొందుటలో ఉన్న సమస్య ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వానికి ప్రత్యేకంగా సిఫారసు చేసితగు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ మరియు సిర్పూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పి.రవి మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలని అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే భారత రాజ్యాంగంలోని వివిధ అంశాల పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరు చట్ట పరిధిలో ఉంటూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు న్యాయ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కిషోర్‌కుమార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్ మరియు పుస్తకాలను అందజేశారు. అనంతరం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఐసెట్‌వల పీజీ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన పలువురు విద్యార్థులకు జూనియర్




సివిల్ జడ్జి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మీనర్సింహం , బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.గణపతి, లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ పి.సతీష్‌కుమార్, లోక్ అదాలత్ సభ్యులు, జి.కళ్యాణ్, మరియు అధ్యాకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాస్పల్లి పాఠశాలలో విద్యార్థులకు పల్లిపట్టీలు, సద్గురు ఫోటోలు అందజేత

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థు లకు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో పల్లి పట్టీలు సద్గురు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట సమన్వయ కర్తలు బట్టు మల్లేశం, రఘు వీర్ సింగ్, సభ్యులు లక్ష్మణ్‌లు మాట్లాడుతూ సద్గురు శ్రీ మధుసూదన్ సాయి 44వ జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 25 లక్షల పల్లిపట్టీలు, సద్గురు ఫోటోలను పంపిణి చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని రాస్పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 180 మంది విద్యార్థులకు పల్లి పట్టీలు, సద్గురు ఫోటోలు అందించడం



జరిగిందన్నారు. స్వామి సంస్థలో ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు గురించి వివ రించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మంతు, ఉపాధ్యా సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, రాకేష్, ఉపాధ్యాయులు కొండపాక లోని స్వామి కాలేజ్ విద్యార్థిని మన్విత, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మీసేవ నిర్వాహకులు

కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :

పట్టణంలోని మీసేవా నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషిచేయాలని మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ మీసేవా జాయింట్ యాక్షన్



కమిటి ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో మీసేవాలో తొలగించిన పహానిలను పునరుద్దరించాలని, కమీషన్ పెంచాలని, ఏఎంసీ పేమెంట్ తొలగించాలని, మీసేవా కేంద్రాలకు ఉచిత విద్యుత్, ఇంటర్నెట్ సేవలు కల్పించాలని కోరారు. ఈ ప్రతీ ఒక్క మీసేవా నిర్వహకుడికి ఆరోగ్య భీమా అందించాలని వినతిపత్రంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మీసేవా అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కె.రాము, సెక్రటరీ జీశాన్ జుబేర్, ప్రవీణ్, అజయ్, హరీష్, కిరణ్,గణేష్, రమేష్, తానురాయ్, పాల్గొన్నారు.

# జీసీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన మంత్రి ఐకే రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి , ప్రభాతవార్త :

గిరిజన సహకార సంఘం ఆధ్వర్యంలో విభిన్న వ్యాపారాలు చేయడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సోఫినగర్‌లో జీసీసీ (గిరిజన సహకా సంస్థ ) ఆధ్వర్యంలో రూ. 1కోటి20 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను మంత్రి జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, పీఒ ఐటిడిఏ చాహత్ బాజ్‌పాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాదన జిల్లాలో జీసిసి ఆధ్వర్యంలో 17 పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో గిరిజనులు ఉత్పత్తి చేసిన వస్తువులతో మాత్రమే వ్యాపారం చేసే జీసిసి ఇతర వాణిజ్య రంగాలు కూడా చేపట్టం గిరిజనులకు ఉపాధి కల్పించడానికి దోహదం చేస్తుందన్నారు. నిర్మల్‌లో జీసిసి ఆధ్వర్యంలో సబ్బులు, తేనే కర్మాగారాలు ఉండగా ఇప్పుడు పెట్రోల్ బంక్ ప్రారంభించడం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జీసిసి చైర్మన్ వాల్య నాయక్, జీఎం సీతారాం,



ఫ్యాక్స్ చైర్మన్ ధర్మాజి రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్, స్థానిక కౌన్సిలర్ అబ్దుల్ మతీన్, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్
వార్త

## క్రీడల్లో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

ఆసిఫాబాద్ రూరల్ ,



క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు ఎంపీపీ మల్లికార్జున్‌లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆఆవాసి భవన్‌లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్) ఆధ్వర్యంలో నిర్వహించిన చలో మైదాన్ క్రీడా అవగాహన సభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారులను, జాతీయ రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓఆర్ రమాదేవి, డీఎస్ఒ బి మీనారెడ్డి, ఎస్‌జిఎఫ్ సెక్రటరి సాంబశివరావు, పీఈటీఏ ప్రెసిడెంట్ నరేందర్, శకుంతల, ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, పీడి సిహెచ్ మధుసూదన్, పీఈటి రాకేష్, కోచ్‌లు అరవింద్, తిరుమల్, రవికుమార్, విద్యాసాగర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కోట్నాక భీంరావ్ సేవలు చిరస్మీరణీయం

... ఘనంగా భీంరావ్ వర్థంతి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



కోట్నాక భీమ్‌రావు సేవలు చీరస్మరణీయమని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కోట్నాక భీంరావు పిల్లల ఉద్యానవనంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా వారి ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భీమ్‌రావు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తన తండ్రి ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్సు కోల సరస్వతి, సింగిల్ విండో చైర్మన్ అహ్మద్, కోట్నాక భీమ్‌రావు మనవాళ్ళ మనమరాలు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకులకు ప్రజలు తరిమికొడుతారు

**-చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే పెద్ది**

**చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**

నాడు గ్రామాలకు వచ్చి రైతులకు హామినిచ్చి పత్తా లేకుండా పోయినా ప్రతిపక్ష నాయకులను ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అమీనాబాద్ రెవిన్యూ గ్రామ పరిధిలో రైతులకు పంట నష్టపరిహారం చెక్కుల పంపిణి మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీలపై ఘాటుగా స్పందించారు. ముమ్మాటికి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పథకాలు ప్రవేశపెడుతున్నాడన్నారు. ఇలాంటి ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. గతంలో మండలంలో వడగండ్ల వానకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. అప్పుడు అధికారంలో ఉన్న కేంద్రమంత్రి పరామర్శించి, హామిలిచ్చి ఇప్పటి వరకు అడ్రస్ లేకుండా పోయారన్నారు. అలాంటి వారికి గ్రామాలకు వచ్చే అర్హత లేదన్నారు.

**అమీనాబాద్‌కు అత్యధిక పరిహారం నిధులు మంజూరి..**

నియోజకవర్గంలో అమీనాబాద్ రెవిన్యూ గ్రామానికి అత్యధిక నష్టపరిహారం నిధులు మంజూరి అయ్యాయన్నారు. నేరుగా ప్రభుత్వం ఖజానా నుండి తెచ్చుకునే సర్వ హక్కులు తమకే ఉన్నాయన్నారు. గ్రామ పరిధిలో రెండు కోట్ల 65లక్షల పరిహారం చెక్కులు బాదిత రైతులకు అందిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన తుపాన్లతో దెబ్బతిన్న పంటలను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి పరిశీలించాడన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు పరిహారం అందిస్తున్నామన్నారు. అంతేగాక 40 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చేయని అభివృద్ధి తన హయాంలోనే జరుగుతుందన్నారు. నాటి పాలకులు కమీషన్ల



కోసం ఆరాట పడ్డారన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. అంతాగక 50 శాతం సబ్సిడితో అందుబాటులో ఉన్నటువంటి రైతు వ్యవసాయ యంత్రాలను రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, జడ్పీటిసి బానోతు పత్తినాయక్, రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సొసైటి చైర్మన్ మురహరి రవి, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, రైతుబంధు జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, ఎంపిటిసి కడారి సునిత సాయిలు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, వీరారెడ్డి, రామ్‌రెడ్డి, జక్క అశోక్, స్వామినాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో అభ్యాసనాభివృద్ధికై ఉన్నతి కార్యక్రమం

**-డీఈవో వాసంతి**

**నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**

ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుచున్న విద్యార్థులలో అభ్యాసనాభివృద్ధికై ఉన్నతి కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి డి.వాసంతి అన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం శివాణి పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం భౌతిక శాస్త్రం, హిందీ, ఆంగ్లం సబ్జెక్టులు బోధన చేయు ఉపాధ్యాయులకు ఉన్నతి ద్వారా శిక్షణ శిబిరంను



డీఈవో వాసంతి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ విద్యాశాఖ డీఎస్‌సిఆర్‌టి ఆధ్వర్యంలో ఉన్నతి పాఠశాలలోని విద్యార్థులకు కనీస సామర్థ్యాల సాధనకై అభ్యాసనాభివృద్ధి పెంపొందించటం కోసం ఉపాధ్యాయులకు మూడు రోజులు శిక్షణా ఇవ్వడం జరుగుతుంద న్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు గుణాత్మక విద్యా అందించాలన్నారు. ఉన్నత పాఠశాలలోని అన్ని సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ దఫాల వారిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రత్నమాల, కోర్సు డైరెక్టర్లు, కొర్ర సారయ్య, మంగ్యా, డీఆర్‌పిలు, శ్రీనివాస్, లక్ష్మణ్, బాలాజీరావు, సురేష్, అశోక్, అనుపమ, కృష్ణమూర్తి, జోగయ్య, గురుదేవ్, రాజు, ముజుబూర్ రహిమాన్‌లు స్కూల్ కరస్పాండెంట్లు సుబ్బారావు, కంభంపాటి ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి అండగా ఉంటా

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**

అనేక రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మిక వర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ అసంఘటిత రంగ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు తెలంగాణ రాష్ట్రంలో అమలువుతున్నాయని నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్(బిఆర్‌టియు) సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రవేట్ స్కూల్ డ్రైవర్స్ ముఖ్య భూమిక పోషించారని వారికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ, యూనియన్ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి సకినాల రవి, నాయకులు వెంకన్న, రాజు, కుమారస్వామి, పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త**

సెప్టెంబర్ 1న యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు టి.రఘువీర్, మహేందర్‌రెడ్డి, కందుల గోవర్ధన్, ఎస్ఏ రావూఫ్, కిషన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ పీఆర్సి కమిటీ వేయాలని జులై 1 నుండి ఐఆర్ మంజూరి చేయడంతో పాటు ఐటి పరిమితిని పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. సిపిఎస్ రద్దు చేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఇందులో భాగంగానే సెప్టెంబర్ 1న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మహాధర్నా కార్యక్రమం ఇందిరా పార్కులో జరుగుతుందని విజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా తెలుగుబాష దినోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ గురుకులంలో తెలుగు బాష దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో బాషోద్యమ సంస్కర్త, పితామహుడు పిడుగు రామ్మూర్తి జయంతి వేడుకల్లో స్వయంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ మేరకు తెలుగు బాష గొప్పతనాన్ని వ్యవహారిక బాషోద్యమ తీరును తెలుపుతూ వ్యాసరచన, ఉపాన్యాస కవితలను పద్యాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు తేజస్విని, సరస్వతి, దేవిక, విపంచి, ఉమ, మౌనికలు పాల్గొన్నారు.

## పాతముగ్ధుంపురంలో ఇరు పార్టీల బాహాబాహి

**చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**

ఇరుపార్టీల మధ్య బాహాబాహి జరిగిన ఘటన మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో సోమవారం రాత్రి నెలకొంది. గ్రామంలో ఇటీవలే దళితబంధు ఎంపికలో అవకతవకలు నెలకొన్నాయంటూ పలువురు యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపణలు చేశారు. అలాగే ఇదే గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్‌తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో ఈ గ్రామంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల ముందు ఉచిత పథకాలు, రుణాల పేరుతో ఆశ చూపెట్టి కార్యకర్తలను పార్టీ పిరాయింపులు చేయిస్తున్నారని దానికి ప్రతీకగా లబ్ధిదారుల ఎంపిక అంత మోసమని ఇటు బిఆర్ఎస్, అటు కాంగ్రెస్‌కు చెందిన ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలకు దిగారు. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన ఇరువురు ఒకరిపై ఒకరు చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది. కావాలనే కవ్వింపు చర్యలకు పాల్పడి తమపై దాడులు చేశారని బిఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తుండగా అధికార భలంతో తమపై దాడి చేశారని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. పరస్పరం ఫిర్యాదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## వడగండ్ల నష్టపరిహార చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే



**నెక్కొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త**

ప్రస్తుత సంవత్సరం మార్చి నెలలో కురిసిన అకాల వడగండ్లతో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన రైతులకు చెక్కుల ద్వారా ఆర్థిక సాయం అందించిన ఘనత ఒక్క కేసిఆర్‌కే దక్కిందని ఈ సంవత్సరం 2023 జనవరి నెలలో నర్సంపేట నియోజకవర్గంలో ఆకస్మికంగా కురిసిన వడగండ్ల వానకు నర్సంపేట రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడం జరిగింది. పంట ఏదైనా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయల చొప్పున ఇస్తామని ఆనాడు ముఖ్యమంత్రి కేసిఆర్ మాట ఇచ్చాడు. రైతులకు ఇచ్చిన హామి మేరకు నేడు నర్సంపేట నియోజకవర్గంలో ఇన్పుట్ సబ్సిడీ చెక్కులను అందించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అందులో భాగంగా నెక్కొండ మండలానికి గాను రూ.6 కోట్ల 29 లక్షల ఇన్పుట్ సబ్సిడీ విడుదల కాగా నేడు దీక్షకుంట్ల క్లస్టర్ గ్రామాల్లో నష్టపోయిన బాదిత రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణి చేశారు. 1443 మంది రైతులకు 1,44,50,000 రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సరోజ హరికిషన్, ఎంపిపి రమేష్, పిఎసిఎస్ చైర్మన్లు మారం రాము, బార్ అసోసియేష్ అద్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సంగాని సూరయ్య, ఎంపిటిసి లింగాల అజయ్, తాటిపెల్లి శివకుమార్, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు, సర్పంచ్‌లు, క్లస్టర్ల బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల మోసపూరితపు హామీలను ప్రజలకు తెలియజేయాలి

**-మాజీ ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి**

**నెక్కొండ, ఆగస్టు 29, ప్రభాతవార్త**

అధికార పార్టీ నాయకులు చేస్తున్న మోసపూరిత హామీలను ప్రజలకు తెలియచేసి అవగాహన పరచాలని ఏఐసిసి సభ్యులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నెక్కొండ మండలం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాబోయే ఎన్నికలకు కార్యకర్తలకు దిశా నిర్ధేశం నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేశారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు చేస్తున్న మోసపూరితపు హామీల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. బంధుల పేరుతో ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే పథకాలన్నింటిని విస్తృతస్థాయిలో ప్రజలకు తెలియజేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, రామానంద్, వరంగల్ జిల్లా ప్రదాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్, పెండ్యాల హరిప్రసాద్, బండి శివకుమార్, రాచకొండ రఘు, ఈదునూరి సాయికృష్ణ, శంకర్, నాయక్, కిరణ్ గౌడ్, తిరమల నాయక్, గై లక్ష్మణ్, మాధవ శ్రీనివాస్, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, రామారావు శిరీష్, రామ్ తాటిపర్తి నాగేంద్రమ్మ, సముద్రాల కనుకయ్య, మంకాల రత్నం, ఈదంపాక ప్రకాశం, పోలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి దిలీప్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



# నన్ను ఆదరించండి, అభివృద్ధి చేసి చూపిస్తాం

**-భూక్యా జాన్సన్ నాయక్**

జన్నారం, ప్రభాతవార్త

నన్ను ఆదరించండి జన్నారం మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని ఖానాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. జన్నారం పట్టణంలో మంగళ వారం రోజున ఖనాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పట్టణంలోని పైడిపల్లి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నన్ను ప్రజలు ఆదరిస్తే జన్నారం మండలాన్ని అభివృద్ధి చేస్తానని ఒక్క అవకాశం ఇవ్వండి ఖానాపూర్ నియోజక వర్గంలో జన్నారం అభివృద్ధి ఏంటో చూపిస్తా అని అన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా జన్నారం



ఉంటుందని మీ అందరికి అందుబాటులో ఉంటా అని అందరినీ కలుపుకొని వెళ్తా అని ఎలాంటి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ నా కుటుంబ సభ్యులే అని అన్నారు. ఎన్నికల్లో తమ బిడ్డగా, అన్నగా గమ్ముడిగా నన్ను ఆశీర్వదించా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా జెడ్పి చైర్మన్ జనార్ధన్ రాథోడ్, మాజీ డైరీ చైర్మన్ లోకా భూమారెడ్డి, జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన రవీంద్రరావు, పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, జన్నారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాజారాం రెడ్డి, నాయకులు సుల్వా జనార్థన్, భరత్, యశోద భాస్కర్, జన్నారం మండల భూక్య జాన్సన్ నాయక్ సేన నాయకులు ఫజల్ ఖాన్, వెంకటేష్, కె.వి నరసింహులు, జక్కుల సురేష్, సిదార్ల రమేష్, ముక్తుద్ భాయ్, ప్రజాప్రతి నిధులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ క్రైమ్, విమెన్ సేఫ్టీ, షీ టీం పై అవగాహన సదస్సు

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలోని కార్మెల్ హైస్కూల్లో మంగళవారం మందమర్రి పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, షీ టీం, ఉమెన్ సేఫ్టీ మొదలగు అంశాల పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్(డిఐజి) ఆదేశాల మేరకు మహిళల రక్షణ, భద్రతకి పోలీస్ శాఖ ఎప్పుడు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది మా బాధ్యత అని భరోసా కల్పిస్తూ ఎసనఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో



మహిళల భద్రత-పోలీసుల బాధ్యత అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌ను జాగ్రత్తగా వాడాలని మంచి చెడులు రెండూ ఉంటాయని మంచిని మాత్రమే తీసుకో వాలన్నారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్ ప్రమాదాలకు దారితీస్తుందని, డబ్బులు పంపిస్తాం ఒ.టి.పి చెప్పండని రకరకాల మెసేజులు వస్తా యని



తొందరపడి ఒకే చెప్పవద్దని, వ్యక్తిగత సమా చారం ఇతరులకు పంప వద్దని, ఇన్‌స్ట్రాగ్రా మ్, ఫేస్‌బుక్, వాట్సా ప్, ట్విట్టర్ కొత్త ఆప్స్ మొదలగు వాటి పట్ల జాగ్రత్తగా ఉండా లన్నారు. మీరు టినేజ్ పిల్లలు కావున చెడుపట్ల తొందరగా ఆకర్షణకు గురువు తారని కావున చదువుపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీ సులను సంప్రదించాలని కౌన్సి లింగ్ ద్వారా పరిష్కరి స్తామని, విద్యా ర్థులు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని, చట్టాపట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరికి అవగామన ఉండాల న్నారు. బ్యాంకు అధికారులుగా మాట్లాడేవారిని, రుణాలు ఇస్తామని చెప్పేవారని నమ్మొ ద్దన్నారు. ఎవరైనా అనుమా నాస్ప దంగా కనిపించే వ్యక్తుల సమాచారాన్ని డయల్ 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కుసమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సంద ర్భంగా సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్రకుమార్ విద్యార్థులందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు సిఐ, ఎస్సైలకు, సిబ్బందికి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో సిఐ, ఎస్సైలతో పాటు చంద్ర్ కుమార్, ఏఎస్సై భగవత్, కానిస్టేబుల్, రాములు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

**-మహిళల రక్షణ పోలీసుల బాధ్యత**

**-శ్రీరాంపూర్ సీఐ రమేష్ బాబు**

నస్పూర్, ప్రభాతవార్త



సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో గుర్తు తెలియని వారితో చాటింగ్ చేయొద్దని, అపరిచితులు పెట్టే సందేశాలకు స్పందించవద్దని శ్రీరాంపూర్ సీఐ రమేష్ బాబు అన్నారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లోని కేరళ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినులకు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ సీఐ మాట్లాడుతూ మహిళల రక్షణ పోలీసుల బాధ్యత అని, మహిళల రక్షణ, భద్రత కొరకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, ఆన్‌లైన్ వేధింపులకు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ తదితర అంశాలను వివరించడంతో పాటు విద్యార్థినులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఎవరైనా నిర్భయంగా ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం విద్యార్థినిలు పోలీసులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపి రాఖీలు కట్టారు. విద్యార్థినిలకు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని పోలీసులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అన్నబావు సాటే ఆశయ సాధన
# కోసం కృషి చేయాలి

**-- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సమసమాజ నిర్మాణానికి పాటు పడ్డ మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని వారి ఆశయ సాధనకు పాటు పడాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో మంగళవారం సాహిత్య సామ్రాట్ అన్నబావు సాటే 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు నిర్వా హకులు డప్పుచప్పుల్ల నడుమ స్వాగతం పలికారు. అనంతరం మహనీ యుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి సమర్పించారు. కార్యక్రమ అతిథులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ సాహితీ రంగంలో విశేష సేవలందించి సమాజ అభ్యున్నతికి పాటు పడిన మహనీయుడు సాహిత్య సామ్రాట్ అన్నబావు సాటే అని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇజ్జగిరి నారాయణ, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు గణేష్ మహారాజ్, మహిళ అధ్యక్ష, కార్యదర్శులు స్వరూపరాణి పాల్గొన్నారు.

## ఓనం పండుగ వేడుకల్లో
# ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని బెల్లూరి అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన ఓనం పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే జోగురామన్న దంపతులు పాల్గొని అయ్యప్ప సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు. ఓనం సందర్భంగా చేపట్టిన కార్యక్ర మాలను కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. ఆధ్యాత్మికకత ఉట్టి పడేలా వేడుకలను వైభవంగా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

# దివ్యాంగులకు ఆసరా పింఛన్‌ల పంపిణి

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు 3,016 రూపాయల నుండి 4,016 రూపా యలకు పెంచగా మంగళ వారం మండలంలోని ఆయా గ్రామ ల్లోని గ్రామ పంచాయతీ కార్యా లయాల్లో లబ్దిదారులకు సర్పం చ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలోని దివ్యాంగులకు రూ. 4,016 పెన్షన్ పెంచుతున్నట్లు ప్రకటించన వెంటనే మంజూరు చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసిఆర్‌దే అన్నారు. చింతగూడ గ్రామంలో పింఛన్ పంపిణి కార్యక్రమంలో సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, మండల కోఆప్షన్ సభ్యులు లెండుగురె పోచయ్య, కారోబార్ మహేష్, ఐకెపి వీఏఓ ఆదె తిరుపతి, గ్రామస్థులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోండ్ల భార్గవ్‌కు ఘనసన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని అర్లి(కె) గ్రామానికి చెందిన బోండ్ల భార్గవ్ ఈ ఏడాదిలోనే గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించిన 36 యోగా నేషనల్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్ర నుంచే ఇద్దరు సెలెక్ట్ అయ్యారు. ఇందులో ఒకరు భార్గవ్ కావడంతో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ ప్రియదర్శిని స్టేడియంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న మెమోంటోతో సత్కరించారు. ఈకార్యక్రమంలో యోగా గురువు తిరుపతిరెడ్డి, చేతన్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు




## ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో
# క్రీడాకారులు రాణించాలి

ఆదిలాబాద్,ప్రభాతవార్త:

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ జిల్లా అధ్యక్షులు గణేష్ హాజరై ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్రీడాకారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి పార్థసారథి, గణేష్‌లకు సన్మానం చేశారు.